క్లుప్తంగా

ఆర్థికసాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

నరుబుజ్జిలి: మండలంలోని వీరభద్రాపురం గ్రామానికి చెందిన సనపల వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి మూడు నెలల చిన్నారి ఉంది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది. చిన్నారికి రేపటి ప్రయోజనం ఫౌండేషన్ తరఫున రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఎస్ఐ నిహార్, ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్‌నాయుడు, కోటేశ్వరరావు, సూర్యనారాయణ, జనార్దనరావు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



వాలీబాల్ కిట్ అందజేస్తున్న తిరుమలరావు

నరుబుజ్జిలి: యువతకు అసవరమైన క్రీడా పరికరాలు సమకూర్చేందుకు తనవంతు సహకారం ఉంటుందని యరగాం పంచాయతీ టీడీపీ నేత గురువు తిరుమలరావు ఆదివారం తెలిపారు. యువత కోరిన వెంటనే సుమారు రూ.10 వేల విలువగల వాలీబాల్ క్రీడా కిట్‌తో పాటు, మైదానాన్ని సొంత నిధులతో బాగు చేశారు. పేద విద్యార్థులకు, అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థిక సహకారం చేస్తానని హామీ ఇచ్చారు.

గురువు సమాజ మార్గదర్శకుడు



సూర్యనారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నరుబుజ్జిలి: సమాజంలో గురువుల నిర్మాణాత్మక పాత్ర పోషిస్తారని ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ తెలిపారు. రొట్టవలస జెడ్పీ హైస్కూల్‌లో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన తమ్మినేని సూర్యనారాయణ సన్మాన కార్యక్రమానికి ఆదివారం హాజరయ్యారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫొటో గ్యాలరీ



విద్యార్థులు వేసిన ఫొటోలు

సారవకోట: మండలంలోని బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ ఆకట్టుకుంటుంది. ఇక్కడ పనిచేస్తున్న చిత్రలేఖన ఉపాధ్యాయులు రవి.. పలువురు విద్యార్థులు వేసిన ఉత్తమ చిత్రాలకు ఫొటోలు కట్టించి వాటిని పాఠశాలలోని ఒక గదిలో ఏర్పాటు చేశారు. ఈ ఫొటో గ్యాలరీలో విద్యార్థులు వేసిన పలువురు జాతీయ నాయకుల చిత్రపటాలు, దేవుళ్ల, ప్రకృతి రమణీయతను వివరించే చిత్ర పటాలు ఉన్నాయి. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులు చిత్రలేఖన పోటీలలో గెలిపొందిన బహుమతులను ఈ ఫొటో గ్యాలరీ గదిలో ఉంచారు.

గుంతలు పూడ్చివేత



సరుబుజ్జిలి వద్ద పూడ్చుతున్న గుంతలు

సరుబుజ్జిలి: ఏబీ రోడ్డులో సరుబుజ్జిలి సమీపంలో రహదారిలో ఏర్పడిన గుంతలు ఆదివారం పూడ్చివేశారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. గుంతలు పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

కార్యవర్గం ఎన్నిక



ఎంపికైన కార్యవర్గ సభ్యులు

సారవకోట: మండల దళిత సంఘ నూతన కార్యవర్గ ఎంపిక ఆదివారం మండల కేంద్రంలోని హెచ్‌పీ కమ్యూనిటీ భవనంలో జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గోకర్ల సింహాచలం, ఉపాధ్యక్షుడిగా బచ్చల పృథ్వీ రాజ్, కార్యదర్శిగా ముడిగాన వెంకటరమణ, సహకార్యదర్శిగా తరని సంతోష్‌కుమార్, కోశాధికారిగా తుంగాన చిరంజీవి ఎంపికయ్యారు. వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, పశు సంవర్ధక శాఖ ఏడీ లోకనాథం, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోడూరు కృష్ణమూర్తి, ఆనందరావు, మాజీ సర్పంచ్ సారవకోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు.. సమాయత్తం



నరసన్నపేట సమీపంలో పొలం గట్లు వేస్తున్న రైతులు

- కోటి ఆశలతో వ్యవసాయ పనులు ప్రారంభం
- అందని పెట్టుబడి సాయం
- నియోజకవర్గంలో 30,140 హెక్టార్లలో వరి పంట సాగు

నరసన్నపేట: ఖరీఫ్ సాగుకు నియోజవర్గంలోని రైతులు సమాయత్తమయ్యారు. వర్షాలు చెదురుమదురుగా కురుస్తుండటంతో కోటి ఆశలతో వ్యవసాయ పనుల్లో బిజీ అవుతున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 30,140 హెక్టార్లలో వరి సాధారణ సాగు విస్తీర్ణంగా వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు 50 శాతం విస్తీర్ణానికి విత్తనాలను ఆర్‌బీకేల ద్వారా సరఫరా చేసింది. ఎరువులు కూడా ఆర్‌బీకేల వద్ద సిద్ధం చేసింది. జిల్లాలో ధాన్యాగారంగా నరసన్నపేట నియోజకవర్గానికి పేరుంది. గతేడాది ఎకరాకు 30 బస్తాల పైనే దిగుబడి సాధించారు. సన్న రకాల నుంచి ముదుగు

నియోజకవర్గంలో వరి విస్తీర్ణం (హెక్టార్లలో) వివరాలు..

మండలం	సాగు విస్తీర్ణం
నరసన్నపేట	7,496
పోలాకి	7,852
జలుమూరు	8,268
సారవకోట	6,524

రకాల ధాన్యం కూడా మంచి దిగుబడే సాధించారు. ధర కూడా బాగుండటం, మద్దతు ధర లభించడం, ఆర్‌బీకేల ద్వారా కొనుగోళ్లు సజావుగా జరగడంతో రైతులు లాభపడ్డారు. ఇదే ఆశతో ఈ ఖరీఫ్‌లోనూ రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. ఇప్పటికే పొలాలను సిద్ధం చేసుకున్న రైతులు వర్షాలు అందిరావడంతో వరి విత్తనాలు చల్లారు. కొందరు రైతులు నాట్లు వేసేందుకు నారు మడులు పోస్తున్నారు. నియోజకవర్గంలో 70 శాతం విస్తీర్ణంలో వెద పద్ధతిలోనే వరి సాగు చేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో కూడా దీనినే రైతులు పాటిస్తున్నారు. జలుమూరు, పోలాకి, నరసన్నపేట మండలాల్లో 40 శాతం మేర వరి విత్తనాలు వేశారు.

వెంటాడుతున్న పెట్టుబడి ఖర్చులు..

గడిచిన నాలుగేళ్లుగా గత ప్రభుత్వం రైతులకు సకాలంలో రైతు భరోసా పేరిట వ్యవసాయ పనుల పెట్టుబడి కోసం మే నెలలోనే నగదు వేసేది. పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో జమ అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ పెట్టుబడి ఖర్చుల కోసం డబ్బు జమ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక వైపు ఖర్చులు పెరిగిపోగా.. మరోవైపు ప్రభుత్వం ఇస్తానన్న డబ్బు ఖాతాల్లో వేయకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారుల వైపు చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేలు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

సలహాలు తీసుకోండి



నియోజకవర్గంలోని 91 ఆర్‌బీకేల్లో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉన్నారు. వీరి సేవలను రైతులు వినియోగించుకోవాలి. వెద పొలాల్లో వరి విత్తనాలు వేసే రైతులు, నారు మడులు సిద్ధం చేస్తున్నవారు వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటించాలి. ప్రతిఒక్కరూ పచ్చి రొట్ట విత్తనాలు పొలాల్లో వేసి పెరిగిన తరువాత దమ్ము చేసి ఉభాలు చేయడం ద్వారా పైరుకు మేలు జరుగుతుంది.

– రవీంద్రభారతి, ఏడీ, నరసన్నపేట


సేవలే గుర్తింపునిస్తాయి



రవీంద్రబాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

బూర్జ: ఉద్యోగికి తన విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం బూర్జ ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీఓను అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి సన్మానించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనెపు రామకృష్ణనాయుడు, తమ్మినేని గీత, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీడీఓను ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు తదితరులు సత్కరించారు.

శిథిలావస్థలో మంచినీటి ట్యాంక్



శిథిలావస్థకు చేరుకున్న మంచినీటి ట్యాంక్

సారవకోట: మండల కేంద్రంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామంలో నీటి సరఫరా అంతంత మాత్రంగా సాగుతుంది. సుమారు 4 దశాబ్దాల క్రితం నిర్మించిన పథకం రాతితో నిర్మించింది కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. మోటార్ ద్వారా పంపించిన నీరు నిల్వ కాకపోవడంతో గ్రామంలో నీటి సరఫరా కావడం లేదు. గ్రామస్తులకు తాగునీటి కోసం నిత్యం అవస్థలు తప్పడం లేదు. దీనిపై పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు.

కలుపు నివారణకు చర్యలు



కలుపు నివారణ మందు స్ప్రే చేస్తున్న రైతు

జలుమూరు: గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వరి వెదల్లో కలుపు నివారణకు అవరమైన రసాయన మందులు చల్లేందుకు తగిన వాతావరణం అనువుగా ఉందని వ్యవసాయ అధికారి కె.సురేష్ కుమార్ ఆదివారం తెలిపారు. వరి వెదల్లో కలుపు నివారణకు ఇదే మంచి సమయం కావడంతో రైతులు కలుపు నివారణలో బిజీ ఉన్నారు. కలుపు నివారణ మందులు కొనుగోలు చేస్తుండటంతో ప్రైవేట్ షాప్‌ల వద్ద రద్దీ ఏర్పడింది. మండలం పరిధిలో సుమారు 20 వేల ఎకరాల్లో వరి సాగవ్వగా.. ఇందులో సుమారు 18,760 ఎకరాల వరకు వరి వెదల రూపంలో ఇప్పటికే విత్తనాలు వేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మొదటి విడత కలుపు నివారణకు రైతులు సమాయత్తం అవుతున్నారు.

కనీస అవసరాలు ముఖ్యం



సదస్సులో మాట్లాడుతున్న విష్ణుమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కనీస అవసరాలైన కూడు, గూడు, విద్య, వైద్యం అనేవి ఎంతో అవసరమని స్వేచ్ఛా హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కూన విష్ణుమూర్తి అన్నారు. బెన్నుగానిపేటలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ద్వారా స్థానిక ప్రజలతో కలసి అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. తమ ఆర్గనైజేషన్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించడం జరుగుతోందన్నారు. మంచినీరు, విద్య, వైద్యం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ పూడి కిరణ్‌కుమార్, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు డి.హరిశ్చంద్ర, ఎం.సాయికృష్ణ, ఎ.విశ్వనాథం, సీహెచ్.రవికుమార్, సల్ల ప్రవీణ్, ఎస్.సంతోష్, బి.మనోజ్‌కుమార్, జి.బలరాం, ఆర్.రాము, అంబటి కుమారీ పాల్గొన్నారు.

తోటల పెంపకానికి ప్రాధాన్యం



ఎచ్చెర్లలో అమ్మకానికి నీలగిరి క్లోనింగ్ మొక్కలు



కింతలిమిల్లు నర్సరీ నుంచి వాహనంలో సరుగుడు మొక్కలు తీసుకువెళ్తున్న రైతులు

ఎచ్చెర్ల క్యాంపస్: మెట్ట ప్రాంత రైతులు తోటల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం మండలాల్లోని వలు ప్రాంతాల రైతులు తోటలు సాగు చేస్తున్నారు. నీలగిరి, సరుగుడు, టేకు, జీడి మామిడి వంటి పంటలకు ప్రాధాన్యత లిస్తున్నారు. ఒక్కసారి సాగు చేశాక పంట వచ్చేవరకు పెట్టుబడి ఉండదు. ఉద్యానవన పంటలు, కూరగాయల సాగు వంటి వాటికి నీరు అవసరం. తోటల సాగుకు వర్షాధారం చాలు. రైతులు ప్రస్తుతం ముమ్మరంగా తోటలు సాగుచేస్తున్నారు. ఎచ్చెర్ల, కింతలి మిల్లు ప్రాంతాల్లో భద్రాచలం వంటి ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన క్లోనింగ్ నీలగిరి, సరుగుడు వంటి మొక్కలు విక్రయిస్తున్నారు. ప్రత్యేకంగా నర్సరీలు వర్షాకాలంలో నిర్వహిస్తున్నారు.

తాగునీటికి ఇబ్బందులు



కుళాయిల కోసం తవ్విన గోతులు

సరుబుజ్జిలి: విజయరాంపురం పంచాయతీలో రూ.43 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన జల్ జీవన్ మిషన్ పనులను కాంట్రాక్టర్ అర్ధంతరంగా నిలిపేశారు. దీనివల్ల కె.జె.పేట, కొత్తపేట గ్రామాల వాసులు తాగునీటి ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలు ఉన్నప్పటికీ వాటి ద్వారా అరకొరగా నీరు వస్తుందని గ్రామస్తులు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కాంట్రాక్టర్ ఎక్కడబడితే అక్కడ పైపులైన్ల కోసం గోతులు తవ్వి విడిచిపెట్టారన్నారు. బోరు నిర్మాణం చేయకపోవడం వల్ల తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పూర్ణమ్మ వద్ద ప్రస్తావించగా.. జల్ జీవన్ మిషన్ పనుల విషయంలో కాంట్రాక్టర్ శ్రద్ధ చూపడంలేదన్నారు. సగంలో పనులు నిలిపేశారన్నారు. వెంటనే తగిన చర్యలు చేపడతామన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

నరసన్నపేట: మండలంలోని మడపాం గ్రామంలో గల రామాలయం ఆవరణలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శంకర్ ఫౌండేషన్ ప్రతినిధి రామారావు ఆదివారం తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని, వైద్యుని సలహా మేరకు శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. శిబిరానికి వచ్చే రోగులు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లు తీసుకుని రావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు: తిమడాం ఫీడర్‌లో సోమవారం మరమ్మతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏఈ వి.వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అచ్యుతాపురం, శ్రీముఖలింగం, కరకవలస, బైదలాపురం, పర్లాం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

కాటమ్మతల్లికి పూజలు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఆదివారం జరిగిన ఆటో యూనియన్ సంబరాలలో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత అమ్మతల్లి ప్రతిమను ఆమె తలపై పెట్టుకుని మోశారు. సంపత్ వినాయక, బంకేశ్వరి ఆటో యూనియన్‌ల వద్ద దేవతామూర్తులను దర్శించుకున్నారు. గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ ఉన్నారు.

కామ్రేడ్ ఓంకార్ మృతి తీరనిలోటు

టెక్కలి: ఉపాధ్యాయ సంఘాల నాయకుడు, ప్రజా నాట్య మండలి కళాకారుడు బత్తిని ఓంకార్ మృతి ఆయా సంఘాలకు తీరని లోటు అని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నార. ఆదివారం టెక్కలిలో ఓంకార్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టి.వైకుంఠరావు, కె.బాలయ్య, పి.ధర్మారావు, విజయ్‌కుమార్, ఎన్.షణ్ముఖరావు, బి.వాసుదేవరావు, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, దుర్గారావు ఉన్నారు.



ఓంకార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు

నీలమణిదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాతపట్నం గ్రామదేవత నీలమణిదుర్గ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఖరీఫ్ ప్రారంభం నేపథ్యంలో వరి విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో రైతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. చాలామంది వాహన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వరకు ఆలయం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంది.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

హిరమండలం: మండలంలో 5,968 మందికి సామాజిక పింఛన్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి తెలిపారు. మొత్తం రూ.3.99 కోట్లు మంజూరైనట్టు చెప్పారు. సచివాలయ కార్యదర్శులు ఇంటింటా పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. గులుమూరుతోపాటు హిరమండలం-2 సచివాలయాల్లో జరిగే పింఛన్ల పంపిణీలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొంటారని ఎంపీడీఓ తెలిపారు. రెండురోజుల్లో పూర్తి స్థాయిలో పింఛన్ల పంపిణీ పూర్తిచేస్తామన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



వైద్య సేవలు అందజేస్తున్న వైద్యుడు సురేష్

ఆమదాలవలస: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు, సంఘ సేవకులు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ సూచించారు. పురపాలక సంఘం ఆరో వార్డు నందగిరిపేటలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని, ప్రజలందరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మలేరియా, డెంగీ వంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సన్‌రైజ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞానమార్గంలో నడిపిన దక్షిణామూర్తి



హరనాథరావును సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: మనుషులను అజ్ఞానం నుంచి జ్ఞానమార్గంలో నడిపించే గురుమూర్తి దక్షిణామూర్తి అని వక్త పైడి హరనాథరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో ఆదివారం దక్షిణామూర్తి స్తోత్రం- శంకర అద్వైతం అనే అంశంపై ప్రసంగించారు. ఆత్మ పరమాత్మ ఒక్కటే అనే అద్వైతాన్ని తెలియచేసే అద్భుతమైన స్తోత్రం ఇదని అన్నారు. నిత్యం పారాయణ చేయడం ద్వారా మనలో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరుగుతోందన్నారు. ముందుగా వక్త హరనాథరావును మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో నిష్టల నర్సింహమూర్తి, పి.పతంజలి శాస్త్రి, విశ్వేశ్వరరావు, బి.జోగారావు, పి.రామ్మోహనరావు, కార్తికేయశర్మ, ఈశ్వరరావు, కె.వేంకటరావు, సరస్వతి, లక్ష్మీ, తవుడు పాల్గొన్నారు.

కనీస అవసరాలు ముఖ్యం



సదస్సులో మాట్లాడుతున్న విష్ణుమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కనీస అవసరాలైన కూడు, గూడు, విద్య, వైద్యం అనేవి ఎంతో అవసరమని స్వేచ్ఛా హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కూన విష్ణుమూర్తి అన్నారు. బెన్నుగానిపేటలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ద్వారా స్థానిక ప్రజలతో కలసి అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. తమ ఆర్గనైజేషన్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించడం జరుగుతోందన్నారు. మంచినీరు, విద్య, వైద్యం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ పూడి కిరణ్‌కుమార్, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు డి.హరిశ్చంద్ర, ఎం.సాయికృష్ణ, ఎ.విశ్వనాథం, సీహెచ్.రవికుమార్, సల్ల ప్రవీణ్, ఎస్.సంతోష్, బి.మనోజ్‌కుమార్, జి.బలరాం, ఆర్.రాము, అంబటి కుమారీ పాల్గొన్నారు.

కోర్టు భవనాల నిర్మాణాలకు చొరవ చూపండి

- మంత్రికి న్యాయవాదుల వినతి



అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

టెక్కలి: డివిజన్ కేంద్రమైన టెక్కలిలో కోర్టు సముదాయాల భవనాలతో పాటు జడ్జి క్వార్టర్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనా అనుమతులు, నిధుల కేటాయింపులో చొరవ చూపాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి అచ్చెన్నాయుడుకు విన్నవించారు. నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో న్యాయవాదులంతా మర్యాద పూర్వకంగా అచ్చెన్నాయుడును ఆదివారం కలిశారు. టెక్కలిలో కోర్టు సముదాయాల కోసం కేటాయించిన స్థలంలో అనుకూలమైన నిర్మాణాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారంతా కోరారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, కార్యదర్శి ఎస్.దివాకర్, సభ్యులు డి.రాజేశ్వరరావు, పి.బాబూరావు, పి.అజయ్‌కుమార్, పి.సాయిరాజు, ఎ.వైకుంఠరావు, బి.శ్రీనివాసరావు, ఎస్.జగన్నాయకులు, పి.బలరాం, బి.మల్లేశ్వరరావు ఉన్నారు.

మంత్రిని కలిసిన అంగన్‌వాడీలు

కోటబొమ్మాళి: తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరారు. ఈ మేరకు నిమ్మాడలో మంత్రి అచ్చెన్నాయుడుకు కలిసి వినతిపత్రం అందజేశారు. వీరితో పాటు సమగ్ర శిక్షా పరిధి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో పనిచేస్తున్న జిల్లా పార్ట్‌టైం ఇన్‌స్పెక్టర్లు, డ్రాయింగ్, క్రాఫ్ట్, ఆరోగ్య విద్య బోధకులు కూడా మంత్రిని కలసి తమ సమస్యలు విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో అంగన్‌వాడీల సంఘ నాయకురాలు డి.సుధ, తదితరులు ఉన్నారు.